

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

ఆదివారం 04- 05 - 2025

4 పేజీలు




## సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పనులు

రూ.5.73 కోట్లతో చేపట్టిన 52 సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి





**ఏలూరు, మే 3,మనం బ్యూరో:** జిల్లాలో రూ. 5.73 కోట్లతో చేపట్టిన సోషల్ వెల్ఫేల్ హాస్టల్స్ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరం లో హాస్టల్స్ అభివృద్ధి పనుల పురోగతిపై సోషల్ వెల్ఫేర్ అధికారులు, పంచాయితీరాజ్, సమగ్రశిక్ష, ఆర్ అండ్ బి , పబ్లిక్ హెల్త్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టల్స్ లో విద్యార్థులకు మంచి వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. అన్ని హాస్టల్స్ లో రన్నింగ్ వాటర్, టాయిలెట్లు, బాత్ రూమ్స్ లకు తలుపులతో మరమ్మతు పనులు పూర్తిచేయాలన్నారు. వేసవి సెలవులు అనంతరం హాస్టల్స్ తెరిచేనాటికి పురోగతిలో ఉన్న పనులన్నీ పూర్తిచేయాలన్నారు. సంబంధిత పనులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉండాలని, సంబంధిత సంక్షేమ హాస్టల్స్ అధికారులు పనుల నాణ్యతను పరిశీలించాలన్నారు. శిథిలావస్థలోవున్నట్లు గుర్తించిన 8 సంక్షేమ హాస్టల్స్ విషయంలో భవనాలు తొలగించడం, నూతన హాస్టల్స్ నిర్మాణానికి ప్రతిపాధనలు సిద్దంచేసి సమర్పించాలన్నారు. ఇంకా హాస్టల్స్ లో చేపట్టవలసిన అత్యవసర పనులను గుర్తించి అంచనాలతో జాబితాను సమర్పిస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో సోషల్ వెల్ఫేర్ ఇన్ చార్జి జాయింట్ డైరెక్టర్ ఎం. ముక్కంటి, పంచాయితీరాజ్, సమగ్రశిక్ష, ఆర్ అండ్ బి , పబ్లిక్ హెల్త్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీర్లు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే ఏపీకి ట్రాన్స్ మీడియా ఎంటర్టైన్ మెంట్ సిటీ

- ఈ మేరకు ముంబయిలో జరిగిన వేవ్స్ సమ్మిట్
- 2025 లో ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూలి
- భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్ మీడియా ఎంటర్టైన్ మెంట్ సిటీ ఏపీకి రావడంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్
- క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్న టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట
- రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి కందుల దుర్గేష్





**అమరావతి మే 3 మనం బ్యూరో :** భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్-2025లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా తమ సహకారాన్ని ప్రకటించినట్లు మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు తొలి సారి ఇండియాలో ప్రత్యేకించి ముంబయిలో జరుగుతున్న ప్రతిష్టాత్మక వేవ్స్ (ది వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ సమ్మిట్) సమ్మిట్ -2025 లో ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ జరిగిందని తెలిపారు.ఈ ఎంవోయూ ద్వారా ఏపీకి వచ్చే సందర్శకులు లీనమయ్యేలా థీమ్ పార్క్ లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు కానున్నాయని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అంతేకాక ఉద్యోగ సృష్టి, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం మరియు డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేష్ వియత్నాంలో ఉండటంతో పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు మరియు క్రియేటర్స్ ఇంక్ లండన్ చైర్మన్ సాజన్ రాజ్ కురుప్, హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ బోర్డు ప్రతినిధులు డేవిడ్ ఉంగర్, సీఈవో ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్, గ్లోబల్‌గేట్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం ఫైఫర్, నికోలస్ గ్రానాటినో చైర్మన్ నోవాక్వార్క్ లు ఈ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇటీవలే క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ప్రతినిధులు కొందరు వెలగపూడి సెక్రటేరియట్ లోని మంత్రి పేషీలో ఈ విషయంపై చర్చించారు. మంత్రి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. వేవ్స్ రౌండ్‌టేబుల్ ను సందర్శించిన పలువురు ప్రముఖులు మరియు హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ నుండి కొంతమంది ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే రూ. 300 కోట్ల కేంద్ర నిధులను రాబట్టారు..పర్యాటక రంగంలో రూ. 1200 కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టి 8 ఎంవోయూలు కుదుర్చుకున్నారు. తద్వారా వేలాది సంఖ్యలో యువతకు ఉపాధి దక్కనుంది. తాజా ఒప్పందంతో మరింత మంది యువతకు ఉపాధి కలిగే అవకాశం ఉంది వియత్నాం పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ ఈ అంశంపై మాట్లాడుతూ క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో భాగస్వామ్యం అనేది రాష్ట్రాన్ని చలనచిత్ర, వినోద పర్యాటకం అభివృద్ధికి తాము చేసిన ప్రయత్నాలలో ఒక ఉత్తేజకరమైన మైలురాయిని సూచిస్తుందన్నారు.. ఈ అవగాహన ఒప్పందం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కంటే మించినదని పేర్కొన్నారు. ప్రతిభ, ఆవిష్కరణ, పర్యాటక అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించేందుకు ఇది దోహదపడనుందన్నారు. క్రియేటర్‌ల్యాండ్ ఏర్పాటు చేసే ప్రపంచ స్థాయి ప్రొడక్షన్ హబ్ ద్వారా వినోద ఆర్థిక వ్యవస్థ పెరగడమే గాక, థీమ్ పార్కులు, ప్రేక్షకులు లీనమయ్యేలా జోన్‌లు, ప్రపంచ ఉత్పత్తి కేంద్రాల ద్వారా సందర్శకుల అనుభవాలను కూడా మారుస్తుందన్నారు. ఈ సాంస్కృతిక, ఆర్థిక పరివర్తనకు నాయకత్వం వహిస్తుందన్నందుకు గర్వపడుతున్నామన్నారు. ఈ సహకారం వైవిధ్యమైన, అధిక-నాణ్యత ఉత్పత్తికి తమ నిబద్ధతకు మద్దతు ఇస్తుందన్నారు. అత్యాధునిక సాంకేతికత మరియు అసాధారణమైన కంటెంట్‌తో నడిచే ఏవీజీసీ, వీఎఫ్ఎక్స్ సహా మీడియా మరియు వినోద రంగానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు.. డిజిటల్ వినోదంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడం, పరిశ్రమ మరియు వినియోగదారులతో మరింత అర్థవంతమైన మార్గాల్లో కనెక్ట్ అవ్వడం లక్ష్యంగా ఈ ఎంవోయూ కుదుర్చుకున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. వివరాలు పరిశీలిస్తే క్రియేటర్‌ల్యాండ్ 5-6 ఏళ్లల్లో రూ. 8000 - 10,000 కోట్ల మధ్య పెట్టుబడులను ఆకర్షిస్తుందని అంచనా వేయబడింది. ఇది ఏఐ ఆధారిత రియల్ టైమ్ రెండరింగ్ మరియు వాల్యూమెట్రిక్ క్యాప్చర్ టెక్నాలజీలు, ఇమ్మర్సివ్ థీమ్ పార్కులు, గేమింగ్ జోన్‌లు, ఎస్పోర్ట్స్ అరీనాలు మరియు గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు, వీఎఫ్ఎక్స్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, గేమింగ్ మరియు ఇమ్మర్సివ్ స్టోరీ టెల్లింగ్‌లో యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్ ల్యాండ్ అకాడమీ ద్వారా ఆధారితమైన వర్చువల్ స్టూడియో కాంప్లెక్స్‌ను రూపొందించడానికి ఉపయోగపడుతుంది. అంతేగాక ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని మిగిలిన ప్రాంతాల నుండి సృజనాత్మక మరియు సాంకేతిక డొమైన్‌లలో నైపుణ్యం, ఉపాధి అవకాశాలకు మార్గం కానుంది. అంతేగాక ఏఐ, ఆర్ అండ్ డీ, వీఎఫ్ఎక్స్, గేమింగ్ , వినోదం, టెక్, పర్యాటక రంగాలలో 1,50,000కు పైగా కొత్త ఉద్యోగాలను కల్పించేందుకు అవకాశం ఉంది. భారతదేశాన్ని తమ నిర్మాణ కేంద్రంగా మార్చుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా 20కి పైగా స్టూడియోలు నిర్మించేందుకు క్రియేటివ్ ల్యాండ్ చర్చలు జరుపుతోంది. పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తున్నామన్నారు. తద్వారా రాష్ట్ర భవిష్యత్ కు పాటుపడుతున్నామన్నారు. వినోద మౌలిక సదుపాయాలు, ప్రతిభ నైపుణ్యాలు, పర్యాటకం కలిసి జీవనోపాధిని సృష్టించడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంచడానికి , ప్రపంచ సృజనాత్మక పటంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫైల్‌ను పెంచడానికి ఇది ఒక సమగ్ర దృక్పథాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు సమ్మిళిత వృద్ధిని ఎలా నడిపిస్తాయో చెప్పడానికి ఇది ఒక బ్లూప్రింట్‌గా తాము భావిస్తున్నామని ఆమె వివరించారు.దక్రియేటివ్‌ల్యాండ్ ఆసియా వ్యవస్థాపకుడు , ఛైర్మన్ సాజన్ రాజ్ కురుప్ మాట్లాడుతూ క్రియేటర్‌ల్యాండ్ అనేది ఒక గమ్యస్థానం మాత్రమే కాదు, ఇది ఒక సృజనాత్మక ఉద్యమంగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ యొక్క దార్శనిక నాయకత్వంతో చేతులు కలపడం ద్వారా తాము వినోదం, విద్య మరియు ఆవిష్కరణల భవిష్యత్తును నిర్మిస్తున్నామన్నారు. సందర్శకులు లీనమయ్యే అనుభవాల నుండి ఏఐ నేతృత్వంలోని కథ చెప్పడం వరకు, క్రియేటర్‌ల్యాండ్ సాంకేతికతను సంస్కృతితో, ప్రపంచ ప్రతిభను భారతీయ ఊహతో మిళితం చేస్తుందన్నారు. భారతదేశాన్ని వినోద మౌలిక సదుపాయాలు మరియు ఐపీ సృష్టి యొక్క ప్రపంచ పటంలో ఉంచే దిశగా ఇది మా సమిష్టి అడుగు అన్నారు. ప్రపంచ కంటెంట్ పవర్‌హౌస్‌గా మారే దిశగా భారతదేశం ప్రయాణంలో ఈ సహకారం ఒక మైలురాయిగా పేర్కొన్నారు. సాంకేతికత, సృజనాత్మకత , మౌలిక సదుపాయాలను సమగ్రపరచడం ద్వారా వినోద మౌలిక సదుపాయాలలో ప్రపంచ నాయకుడి స్థానంలో భారతదేశాన్ని నిలిపేందుకు ఇది ఒక అడుగు అన్నారు. భారతదేశాన్ని డిజిటల్ సృజనాత్మకత, ఉపాధి మరియు సాంస్కృతిక దౌత్యానికి కేంద్రంగా మార్చాలనే తమ ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ నాయకత్వం దోహదపడటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను రిలీజ్ చేసిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్





**జగ్గయ్యపేట మే 3 మనం న్యూస్ :** ఈనెల 7వ తారీకు నుండి జరగనున్న వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆవిష్కరించారు, శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే రాజగోపాల్ నివాసంలోవంశపారంపర్య ధర్మకర్త గారి ప్రతినిధి కెసిపి సిమెంట్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాంప్రసాద్ మరియు కార్యనిర్వహణ అధికారి కానూరు సురేష్ లు మొదటి ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే రాజగోపాల్ కు అందజేసి వారిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది.ఆలయ సిబ్బంది దేవరశెట్టి.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం కు ఆహ్వాన పత్రిక అందించిన దేవస్థాన అధికారులు....

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికను ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం కు అందించి కల్యాణ మహోత్సవాలకు ఆహ్వానించారు. శనివారం పట్టణంలోని నెట్టెం రఘురాం నివాసంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్, దేవాలయ వంశపారంపర్య ధర్మకర్తల ప్రతినిధి రాంప్రసాద్ లు నెట్టెం రఘురాం కుఆహ్వాన పత్రికను అందించి కళ్యాణ మహోత్సవాలకు సాదరంగా ఆహ్వానించారు.

## ప్రతి గ్రామానికీ మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యం

మోడేకుర్రు,మడికి గ్రామాలలో నూతన రోడ్ల నిర్మాణానికి 2.59 లక్షల రూపాయలనిధులు మంజూరు ఎమ్మెల్యే సత్యానందరావు.



**కొత్తపేట మే 3 మనం న్యూస్** : నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఈ కృషిలో భాగంగా కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామానికి 1.45 లక్షల (ఒక కోటి నలభై అయిదు లక్షలు)రూపాయలు, ఆలమూరు మండలం మడికి గ్రామానికి 1.14 లక్షల (కోటి పద్నాలుగు లక్షల) రూపాయలు నిధులు నాబార్డు నిధుల నుంచి ప్రభుత్వం మంజూరు చేసినట్టు తెలిపారు. అమలాపురం - రావులపాలెం ప్రధాన రహదారి నుండి మోడేకుర్రు గ్రామానికి, మడికి గ్రామం నుండి చిలకలపాడు గ్రామం వరకూ ఈ రోడ్ల నిర్మాణం చేపడతారని వివరించారు. అలాగే అత్యవసరమైన కొన్ని గ్రామాల్లోని నూతన రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపామని చెప్పారు. వాటి నిధుల మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే సత్యానందరావు స్పష్టం చేశారు..

# వివాహేతర సంబంధం వల్లే హత్య





• ఎస్పీ బిందు మాధవ్

**గొల్లప్రోలు మే 3, మనం న్యూస్ :** గొల్లప్రోలు మండలం చేబ్రోలు శివారులో 2 నెలల క్రితం లభించిన మృతదేహం మిస్టరీని పోలీసులు చేదించారని భార్యే భర్తను హత్య చేయించిందని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి గత 2 నెలలుగా 4 బృందాలు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మార్చి 3వ తేదీన చేబ్రోలు శివారు బైపాస్ రోడ్డు పక్కన గుర్తు తెలియని మృతదేహాన్ని కనుగొన్నట్లు తెలిపారు. మృత దేహం పైన గాయాలు ఉండడంతో చేబ్రోలు విఆర్ఓ ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేసి పిఠాపురం సిఐ శ్రీనివాసు, సర్కిల్లోని ఎస్ఐలు సిబ్బందితో నాలుగు బృందాలుగా దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మిస్సింగ్ కేసుల డేటా, హైవే సీసీ కెమెరా ఫుటేజ్, టోల్ ప్లాజా, సెల్ టవర్ సమాచారం ఆధారంగా దర్యాప్తు కొనసాగించామన్నారు. హత్య జరిగిన 2 రోజుల తర్వాత మృతదేహం లభించడం వల్ల గుర్తు తెలియని విధంగా ఉందని దీంతో ఆచూకీ కనుగొనడం కష్ట సాధ్యంగా మారిందన్నారు. ఏప్రిల్ 28న అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పోలీస్ స్టేషన్లో నమోదైన మిస్సింగ్ కేసు ఆధారంగా దర్యాప్తు నిర్వహించగా మృతదేహం ధర్మవరం గ్రామానికి చెందిన తంగెళ్ల లోవరాజు దిగా గుర్తించామన్నారు. అక్రమ సంబంధానికి లోవరాజును అడ్డంకిగా భావించిన అతని భార్య శ్యామల, ప్రియుడు మోహన్ కుమార్, అతని స్నేహితుడు గంగాధర్ ముగ్గురు కలిసి ఫిబ్రవరి 28న వారి ఇంట్లోనే హత్య చేసి మృతదేహాన్ని కారులో తీసుకువచ్చి చేబ్రోలు శివారులో పడవేసినట్లు దర్యాప్తులో తేలిందని వివరించారు. లోవరాజు హత్యకు కారణమైన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ రిపోర్టు ద్వారా కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ హత్య కేసు విజయవంతంగా చేదించిన పిఠాపురం సిఐ శ్రీనివాస్ ను, ఎస్సై రామకృష్ణసిబ్బందిని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ లో అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ దేవరాజ్ పాటిల్, సిఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్సై ఎన్ రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తా : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### రూ.32 లక్షలతో విన్నకోట మీడియం డ్రైన్ లో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాము....

### దశాబ్దాల సమస్య పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపిన రైతాంగం




**గుడ్లవల్లేరు మే 3 మనం ప్రతినిధి :** గుడివాడ నియోజకవర్గంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ... వారి అభ్యున్నతికి కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడ్లవల్లేరు మండలంలో విన్నకోట మీడియం డ్రైన్ లో రూ.32లక్షలతో జరుగుతున్న పూడికతీత పనులను రైతులు, కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా పూడిక పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. దశాబ్దాలుగా పరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కరిస్తున్న రాముకు పరివాహక రైతులు ధన్యవాదాలు తెలియచేశారు. గతంలో రైతులందరం కలిసి కొద్దిపాటి పనులు చేసుకునే వారమని, ఎమ్మెల్యే రాము చొరవతో జరుగుతున్న పూడికత పనుల వల్ల ముంపు సమస్య తొలగి తమకు అధిక దిగుబడి కూడా లభిస్తుందని చింతలగుంట,కూరాడ, పురిటిపాడు, విన్నకోట, చిన్నగోన్నూరు, పరిసర ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. కూరాడ, విన్నకోట మీడియం డ్రైనేజీలో జరుగుతున్న పూడికతీత పనుల వల్ల 9 కిలోమీటర్ల విస్తీర్ణంలోనీ ఆయికట్టుకు అనేక సమస్యలు తొలగిపోతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ఎన్నికలకు ముందు కాలువల్లో నెలకొన్న సమస్యలతో రైతుల పడుతున్న కష్టాలను చూసిన తాను... కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతాంగ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా పంట కాలువలు మరియు డ్రైనేజీల ఆధునికరణకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నీటి సంఘాల వ్యవస్థను ప్రవేశపెట్టడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో సీజన్ కు ముందే కాలువల్లో పూడికతీత, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, డ్రైనేజ్ ఏఈ భోగేంద్ర ప్రసాద్, కూటమి నాయకులు నరేంద్ర, బొర్రా ప్రసాద్, బొర్రా మధుసూదన్,రైతులు పాల్గొన్నారు.

## గాలి వాన బీభత్సానికి గుర్రై ఇళ్లను కోల్పోయిన బాధిత కుటుంబాలని ఆదుకోవాలి

### -జగ్గయ్యపేట వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట మే 3 మనం న్యూస్ :** శుక్రవారం రాత్రి జగ్గయ్యపేట మండలం తదితర ప్రాంతాలలో తీవ్రమైన ఈదురు గాలులకు ఇంటి కప్పులు లేచిపోయి నష్టపోయిన బాధ్యత కుటుంబాలను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. జగ్గయ్యపేట మండలం త్రిపురవరం గ్రామంలోని శుక్రవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో వచ్చిన పెనుగాలి, వాన కారణంతో గ్రామంలో బాణవత్ శంకర్ , బాణవత్ నాగుల ఇల్లు పైకప్పు లేచిపోయిన విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు, గ్రామంలో పర్యటించి, గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రజలను కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ గాలి బీభత్సంనికి గ్రామంలో ఇంటి పైకప్పులు లేచిపోవటం వల్ల ఆస్తి నష్టం జరిగిందనీ అలాగే 11 కె.వి కండక్టర్ వైర్స్ ఇంటి పై ఉండటం వల్ల ఇబ్బందిగా ఉంది, వాటిని అధికారులు స్పందించి కరెంట్ వైర్లు మార్చాలి అన్నారు. గ్రామంలో తాగునీరు సమస్యతో బాగా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు గ్రామంలో ట్యాంకి నిర్మించి కులాయిలు బిగించి మంచినీటిని సరఫరా చేయాలి అన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బాణవత్ సైదా, జరపరి అకరినారయణ, గూగులోత్ సైదా, వార్డు సభ్యులు బణవత్ సైదా, దారావత్ వెంకటేశ్వర్లు, మూడవత్ సూర్య, బాణవత్ మునీయ, భూక్య బాలరాజు, బాణవత్ ఘణపతి తదితరులు పాల్గొన్నారు.

## పాపులమ్మ పూర్వపు విద్యార్థుల చలివేంద్రము లో మజ్జిగ, తీపి ప్రసాదం పంపిణీ



**మైలవరం మే 3 మనం న్యూస్:** స్థానిక మండలం వెల్వడం లకిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 సంవత్సరాలలో చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద మజ్జిగ, చెక్కర పొంగలి ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. బోళ్ళ సుదీర్ రెడ్డి (యు ఎస్ ఏ) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి ధర్మపత్ని విజయ కృష్ణ(యు ఎస్ ఏ) సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. సుమారు 1000 మంది కి పైగా చల్లటి మజ్జిగ ను, చెక్కర పొంగలి ప్రసాదం పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి (యు ఎస్ ఏ ) విచ్చేసి మజ్జిగ పంపిణీ ని, చెక్కర పొంగలి ప్రసాదం ను పంపిణీ చేశారు. గ్రామస్తులు, ప్రయాణీకులు, ద్విచక్రవాహనదారులు ప్రసాదం, మజ్జిగ ను సేవించి ఎండ వేడి నుండి సేదతీరడం జరిగింది. ఈ సందర్భంగా పుల్లా రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ కలసి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వేసవి కాలం లో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రం తో పాటు మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని, పూర్వ విద్యార్థులందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడంలో గూడూరు నాగిరెడ్డి కృషి చాలా మెచ్చుతగినదని కొనియాడారు. పాపులమ్మ హై స్కూల్ పూర్వ విద్యార్థులు ఇటువంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేయాలనీ కోరారు. పాపులమ్మ హై స్కూల్ నందు చదువుకున్న విద్యార్థులు అందరు కలసి ముందు ముందు మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని, దాతలు ముందుకు వస్తే ప్రతి రోజు మజ్జిగ పంపిణీ చేస్తామని పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ మరియు తీపి ప్రసాదం పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన విజయకృష్ణ సుధీర్ రెడ్డి దంపతులను గూడూరు నాగి రెడ్డి అభినందించారు. గ్రామస్తులు యరమల నరసింహా రెడ్డి సంఘం తరుపున అంబటికేశవ రావు, ఆనం వెంకటేశ్వర రావు, వేముల సూరయ్య, తాళ్లూరి మురళి హాజరైనారు.

## యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థుల ఇంటిటి సర్వే






**మైలవరం మే 3 మనం న్యూస్:** స్థానికి లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభయాన్(యూ.బి. ఏ) కి సంబంధించి 5 గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా ఇంటిటిసర్వే మరియు గ్రామ సర్వే ను పర్వతపురం మరియు సబ్బపాడు గ్రామములలో 60 మంది యల్.బి.ఆర్.సి.ఈ ఎన్ .ఎస్.ఎస్ విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు. ఈ సర్వే నందు కుటుంబం యొక్క విద్య, వ్యాపార, వ్యవసాయ మరియు జీవనాధార సమాచారం సేకరించడం జరిగింది. ఈ వివరాలతో ఆ గ్రామం యొక్క సమస్యలు తెలుసుకొని సమాచారం ను ఉన్నత భారత్ అభయాన్(యూ.బి. ఏ) పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ బి. రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల యన్.యస్.యస్.ప్రోగ్రాం ఆఫీసర్ మరియు ఉన్నత భారత్ అభయాన్(యూ.బి. ఏ) కోఆర్డినేటర్ బి.శివ హరి ప్రసాద్, యస్. ఉమా మహేశ్వర రెడ్డి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్ మే 3 మనం న్యూస్ :** శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత సోమల కార్తీక్ చంద్ర సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, పబతి కృష్ణ, సముద్రాల వినయ్ కుమార్, దత్తి జ్యోతి, గద్దల ధనలక్ష్మి, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సామ్సంగ్ గెలాక్సీ ఏ, ఎం, ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లపై అద్భుతమైన డీల్స్




**గాంధీనగర్ మే 3 మనం న్యూస్:** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్, తమ పరిమిత-కాల ఆఫర్‌లో భాగంగా ఎంపిక చేసిన గెలాక్సీ ఏ, ఎం, ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లపై అద్భుతమైన తగ్గింపులను ప్రకటించింది. వాస్తవ ధర రూ. 42999గా ఉన్న గెలాక్సీ ఏ55 5జి, ఈ నెల 1 నుండి రూ. 26999కి అందుబాటులో ఉండనుంది. గెలాక్సీ ఏ 35 5జి ఇప్పుడు కేవలం రూ. 19999కే అందుబాటులో ఉంటుంది. గెలాక్సీ ఎం 16 5జి, గెలాక్సీ ఎఫ్16 5జి, గెలాక్సీ ఎం 06 5జి, గెలాక్సీ ఎఫ్ 06 5జి కూడా గొప్ప తగ్గింపు ధరల్లో లభ్యమవుతాయి.

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి...

### – ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు డిమాండ్.




**గొల్లప్రోలు మే 3, మనం న్యూస్ :** రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ, సీ.ఎం.ఆర్ కొనుగోలు, ఈ క్రాఫ్ నమోదు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం మరియు అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో మండల కేంద్రం గొల్లప్రోలు తహసిల్దార్ కార్యాల యం వద్ద ఏఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, జిల్లా నాయకులు డి నారాయణమూర్తి ల నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ ధర్నాకు ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష లు వల్లూరి రాజబాబు పాల్గొ ని మాట్లాడారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్స్ సిండికేట్ గా ఏర్పడి తక్కువ ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతుల ను దోపిడికి గురి చేస్తున్నారని విమర్శించారు. చాలాచోట్ల రైతులు ఈ క్రాఫ్ నమోదు చేసుకోకపోవడం, అవగాహన లేమితో తక్కువ ధరకే దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఒకవైపు వాతావరణం అనుకూలంగా లేకపోవడం అదునుగా చూసుకుని రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గం, జిల్లా లో రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. తక్షణమే పవన్ కళ్యాణ్ రైతుల సమస్యలపై దృష్టి సారించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు దొక్కులూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు ఏఐఎఫ్టీయూ మరియు ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు గుడాల చార్లెస్, బల్ల సోమరాజు,తదితరులు నాయకత్వం వహించారు.

## గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న సామినేని ఉదయభాను, విమలాభాను దంపతులు



**జగ్గయ్యపేట మే 3 మనం న్యూస్ :** జగ్గయ్య పేట పట్టణంలోని శాంతినగర్ లో షేర్ మహమ్మద్ పేటకు చెందిన కీర్తిశేషులు జొన్నాబట్ల సూర్యనారాయణ (పంతులుగారు) కుమారులు వెంకట కిషోర్ నూతన గృహప్రవేశ మహోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమలాభానులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వెంకట కిషోర్ దంపతులకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభానుదంపతులకు వెంకట కిషోర్ దంపతులు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ ప్రముఖులు జనసేన నేతలు పట్టణప్రముఖులు పాల్గొన్నారు.

## చేట్ల గోపి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్



**కాట్రేనికోన మే 3, మనం న్యూస్ :** కాట్రేనికోన మండలం ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ చేట్ల దుర్గారావు తమ్ముడు చేట్ల గోపి అకాల మరణం చెందారు. చేట్ల గోపి కుటుంబాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ శనివారం పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ గోపి కుటుంబానికి అండగా ఉంటామని మీడియాకు తెలిపారు వీరి వెంట వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బదుగు శ్రీనివాసరావు మరియు కాట్రేనికోన మండల ఎంఆర్పిఎస్ ప్రెసిడెంట్ చేట్ల దుర్గారావు మల్లవరపు శ్రీను, దార్ల సత్యనారాయణ తదితరులు ఉన్నారు

## వేదాద్రి యోగానంద నరసింహుని బ్రహ్మోత్సవాలకు సామినేని ఉదయభాను కు ఆహ్వాన పత్రిక అందించిన అధికారులు



**జగ్గయ్యపేట మే 3 మనం న్యూస్ :**జగ్గయ్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీ వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అందించి బ్రహ్మోత్సవాలకు దేవస్థాన అధికారులుఆహ్వానించారు. శనివారం పట్టణంలోని సామినేని ఉదయభాను నివాసంలో ఆలయ కార్యాలయ నిర్వహణ అధికారి కానూరి సురేష్, దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త ల ప్రతినిధి రాంప్రసాద్ లు సామినేని ఉదయభానును కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించి బ్రహ్మోత్సవాలకు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ద్వారా జిల్లా పరిషత్ హైస్కూల్ కు జిరాక్స్ మిషన్ వితరణ



**ఆగిరిపల్లి, మే 3 , మనం న్యూస్ :** ఆగిరిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో 2005బిబి06 వ ఏడాదిలో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు ఔదార్యంతో జిరాక్స్ మిషన్ ను శనివారం హై స్కూల్ ప్రధానోపాధ్యాయిని పి. పుష్పలతకు అందజేశారు. హై స్కూల్ కు అవసరమైన జిరాక్స్ మిషన్ ను, ప్రింటర్, జీరాక్స్, స్కానింగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజవాడ పవన్ కుమార్, పెన్నం ఉదయ్ కుమార్, వేదాంతం లీలా మనోహర ప్రసాద్, జానీ, అమిరిశెట్టి రమేష్, జాన్ భూషణం, సూర్యం బాబు, బెజవాడ వెంకట రాము, కొండూరు వెంకటేశ్వరరావు, అరిగే పవన్, మీరావలి, ఆవుల నవీన్, హారిక, ఝాన్సీ, సునీత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# మానెం బసవరాజుకు ఘన సత్కారం



**పాలకొల్లు, మే 3,మనం ప్రతినిధి** :పాలకొల్లు ఆడియో వీడియో టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఈ రోజు స్థానిక మెయిన్ రోడ్ లోని సూర్యగణపతి ఎలక్ట్రానిక్స్ వారి షాపులో జరిగినది. అధ్యక్షులు బసవరాజు మాట్లాడుతూ జిల్లా యూనియన్ తో కలిసి టెక్నీషియన్స్ కు అడ్వాన్స్ ట్రైనింగ్ ప్రోగ్రాములు, రాష్ట్ర యూనియన్ తో కలిసి ప్రభుత్వ నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు కూడా ప్రోత్సహించే విధంగా వారి ముందుకు తీసుకువెళ్తానని మాట్లాడటం జరిగినది. తదుపరి పెద్దలు గత 5 సంవత్సరములనుండి యూనియన్ అభివృద్ధి పదంలో నడిపిస్తూ ఏదైనా సభ్యునికి ఆపదవస్తే వెంటనే స్పందించి వారికి సహాయసహకారాలు అందిస్తూ అవసరం ఉన్నవారికి కంటి ఆపరేషన్లు మరియు మందులు ఉచితముగా ఇస్తూ యూనియన్ కు కృషి చేస్తున్న అధ్యక్షులు మానెం బసవరాజు ను దుశాలువాతో సత్కరించి ఘన సన్మానం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపకులు బొడ్డపాటి సూరి పండు,నంబూరి పుల్లయ్య,ఎన్.వెంకటరత్నం సభ్యులు గుద్దటి కేదారేశ్వరుడు,వట్టి శ్రీనివాసరావు,బత్తుల నాగేశ్వరరావు,సానబోయిన దుర్గాప్రసాద్,.అప్పాజీ తదితరులు పాల్గొనడం జరిగినది.

# దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తించాలి అంబేద్కర్ ఆలోచన వేదిక డిమాండ్.




**పెనుమంట్ర మే 3 మనం న్యూస్ :** దళితులు క్రిస్టియన్ మతంలోకి మారిన మరుక్షణం ఎస్సీ హెూదా కోల్పోతుందని గౌరవ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు దురదృష్టకరం.ఏ మతంలోకి మారినా దళితులు అంటరానితనానికి, వివక్షతకు గురవుతూనే ఉన్నారు. క్రిస్టియానిటీ కులాన్ని గుర్తించకపోయినా కులవివక్ష కొనసాగుతున్నదని అనేక నివేదికలు వెల్లడించాయి. మన దేశంలో కులం మతంపై ఆధారపడిలేదు. వ్యవస్థీకృతమై ఉంది. కులం పునాదుల్ని తొలగించడానికి అవసరమైన రాజకీయ, ఆర్థిక, సామాజిక చర్యల్ని తీసుకోవాలి. కాబట్టి దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తించాలి. అందుకు అవసరమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల.వి.ఆర్.భరత్ కుమార్ డిమాండ్ చేసారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో మతం కులం పై ఆధారపడి దళితులపై వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు కొల్లాబత్తుల కి ఆహ్వానం



**పోడూరు మే 3 మనం న్యూస్ : పాలకొల్లు :** శ్రీశ్రీ కళావేదిక వారు ఏలూరులో నిర్వహించే148వ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు పాలకొల్లు శంభుని పేటకు చెందిన ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ హాజరౌతున్నట్లు తెలిపారు. ఐ యస్ ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక 10, 11 తేదీల్లో ఏలూరులో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు - సాహితీ పట్టాభిషేక మహోత్సవాలకు సీరియల్ నెం.164ని కేటాయిస్తూ శనివారం ఆహ్వానం అందిందని ఈసందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక అకాడమీ సి.ఇ.ఓ కత్తి మంద ప్రతాప్ కుమార్, కన్వీనర్ కొల్లి రమావతి, అద్యక్ష కార్యదర్శులు జి.ఈశ్వరీ భూషణం, డా.టి.పార్థసారధిలకు కృతజ్ఞతలు సూర్య కుమార్ తెలిపారు. .

# వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేత



**పాలకొల్లు, మే 3,మనం ప్రతినిధి :** పాలకొల్లు మండలం పెదమామిడిపల్లి గ్రామానికి చెందిన నడిపూడి సుబ్రహ్మణ్యం ఇటీవల సగంచెర్వు ప్రాంతంలో నర్సాపురం రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీ కొని ప్రమాదానికి గురయి తీవ్రంగా గాయపడిన ఆయనకు నడుము భాగం నుండి పాదాల వరకు ఎముకలు విరిగిపోయినవి ఈయనకు ఆపరేషన్ మరియు వైద్య ఖర్చుల నిమిత్తం సుమారు 3లక్షల 50 వేల రూపాయలు అయ్యింది. ఈయన ఆర్థికంగా భరించలేని పరిస్థితిని తెలుసుకుని పెదమామిడిపల్లి గ్రామ మెగాపవర్ ఫ్యాన్స్ చేబ్రోలు కృష్ణమోహన్ ఆధ్వర్యంలో జనసైనికులు కలసి 13 వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం నడిపూడి సుబ్రహ్మణ్యం కు రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా రామలింగేశ్వరరావు,చేబ్రోలు కృష్ణమోహన్, మాజీ ఎంపీటీసీ గుబ్బల సత్యనారాయణ,పరిం నవీన్, శిడగం సురేంద్ర నగదు ను అందచేశారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఈ గ్రామంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా వెంటనే చేబ్రోలు కృష్ణమోహన్ స్పందించి సహాయ సహకారాలు అందించడం లో ముందుంటారని రజక వృత్తిని చేసుకుని జీవనం సాగించే నడిపూడి సుబ్రహ్మణ్యంకు ఆర్థికంగా సహకారం అందించిన మెగాపవర్ ఫ్యాన్స్, జనసైనికుల సేవలు మరువలేనివని, ఎవరైనా దాతలు ముందుకువచ్చి సుబ్రహ్మణ్యం నకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి జగదీశ్, పరింవెంకట నవీన్, కడలి స్వామి వెంకటాద్రి, తమ్మినిడి వెంకటేశ్వరావు, గోగులమటం గణేష్, పరీం సాయి, వర్ధినీడీ సూర్య(నాని), కలేపు చిట్టి కాసులు, కావూరు సాగర్,కాండ్రేగుల కిషోర్, దొంగ మల్లేశ్వరరావు, జక్కంశెట్టి జాకీ, వెంకట శివ,పిండి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోడూరు గ్రామంలో పుచ్చకాయ జ్యూస్ తో చలివేంద్రం




శిష్ట బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు.

**పోడూరు మే 3 మనం న్యూస్ :** ఎందరో మహానుభావులు,అందులో కొందరు మాత్రం పుణ్యాత్ములు వేసవికాలం వచ్చిందంటే అక్కడక్కడ చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేసి ఎండ తీవ్రత నుండి ప్రజలను రక్షించడానికి,లేదా వారి దాహాన్ని తీర్చడానికి చల్లటి నీరును, లేదా చల్లటి మజ్జిగను, అందిస్తారు.పోడూరు గ్రామంలో అందుకు భిన్నంగా చలివేంద్రంలో శనివారం కడలి రోహిత్ జ్ఞాపకార్థం వారి స్నేహితులు వశిష్ట బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో,వారి తరుపున పుచ్చకాయ జ్యూసుతో చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి ప్రజల దాహాన్ని తీర్చడంతో పాటు, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించారు. ఈ సందర్భంగా పుచ్చకాయ జ్యూస్ ని తాగిన ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# మానవ సేవే మాధవ సేవ

## విశ్వహిందూ పరిషత్ జాతీయ అధ్యక్షులు అలోక్ కుమార్





**హనుమాన్ జంక్షన్ : మే 3 మనం న్యూస్ :** మానవ సేవయే మాధవ సేవ అనే నియమంతో విశ్వ హిందూ పరిషత్ పని చేస్తుందని, ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ హిందూ మత విశిష్టత, సంప్రదాయాలను మరింతగా పెంపొందించే విధంగా కృషి చేస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ తెలిపారు. శనివారం హనుమాన్ జంక్షన్ లో పర్యటించిన అలోక్ కుమార్..వీహెచ్ పీ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా శ్రీ కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేలు జాతి గోవులతో నిర్వహిస్తున్న సతీష్ కుమార్ సొంత గోశాలలో గోమాతకు పూజలు చేశారు. అ తరువాత సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి హ్యాండీ క్యాప్డ్ స్కూల్ విద్యార్థులకు దుస్తులు, వీల్ చైర్ లు, కృత్రిమ కాళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అలోక్ కుమార్ మాట్లాడుతూ, విశ్వ హిందూ పరిషత్ ఆశయాలకు అనుగుణంగా పుట్టగుంట లాంటి వ్యక్తులు సేవ చేయడం గొప్ప విషయమన్నారు. హిందూ సమాజ అభివృద్ధి కోసం అంతర్జాతీయ స్థాయిలో తాము కృషి చేస్తున్నామన్నారు.అన్ని మతాల వారు స్వేచ్ఛగా జీవించే హక్కు భారతదేశం లో ఉందని, కానీ హిందూ మతాన్ని దెబ్బతీసే కుట్రలను తాము సహించబోమని అన్నారు. విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు రవికుమార్ దుర్గా ప్రసాదరాజు,శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జుత్తుగ నాగరాజు జన్మదినోత్సవ వేడుకలు...

### ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు





ఉండి మే 3 మనం న్యూస్ :: ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు జన్మదినోత్సవ వేడుకలు ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అభిమానులు ఆధ్వర్యంలో శనివారం ఉండి వ్యవసాయ మార్కెట్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జుత్తుగ నాగరాజుకు పుష్పగుచ్చం అందజేసి సాలువ కప్పి ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుట్టినరోజు కేకును నాగరాజు చేత కట్ చేయించి రఘురామ కృష్ణంరాజు నాగరాజుకు తినిపించారు అనంతరం ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జుత్తుగ నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ 50వ జన్మదినోత్సవం జరుపుకుంటున్న నాగరాజు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇటువంటి పుట్టిన రోజులు మరొక 50 జరుపుకోవాలని తాను మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. గత ఎన్నికల్లో నాగరాజు నా వెన్నంటే ఉంటూ నా విజయానికి కృషి చేశారని అత్యధిక మెజార్టీ రావడంలో నాగరాజు పాత్ర మరువలేనిదని అటువంటి వ్యక్తి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు నాగరాజు మునుముందు మరెన్నో పదవులను పొందాలని అందుకు నా సహకారం పూర్తిగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ నాగరాజు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని జనసేన పార్టీ అభివృద్ధికి నాగరాజు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అటువంటి వ్యక్తికి మా తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని నాగరాజు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు వారు తెలియజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని జనసేన శ్రేణులు నా పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడం అభినందించదగ్గ విషయమని వారు అన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజుకు క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి కు ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావుకు ఎన్డీఏ ఉమ్మడి కూటమి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రేమతో ఏర్పాటు చేసిన విందును స్వీకరించి వెళ్లవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ ఉమ్మడి కూటమి నాయకులు కార్యకర్తలతో పాటు సీనియర్ నాయకుడు కొత్తపల్లి నాగరాజు, పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, ఉండి తాహసిల్దార్ కావడి నాగార్జున, ఎంపీడీవో ఎస్ రవీంద్ర, ఈవో పి ఆర్ డి సుదర్శన్ రెడ్డి, ఆకివీడు సీఐ జగదీశ్వరరావు ఉండి ఎస్సై మహమ్మద్ నసీరుల్లా తదితరులతోపాటు ఉండి ఏఎంసీ సిబ్బంది అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జుత్తుగ నాగరాజుకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన శ్రేణులు ఆకివీడు, పాలకోడేరు, కాళ్ల, ఉండి మండలాల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఒక్కో మండలానికి ఒక్కో కేకును చొప్పున జుత్తుగ నాగరాజుతో కట్ చేయించి ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# శాతవాహనుల రాజధాని అమరావతి...

- తిరిగి నిర్మించడానికి చంద్రబాబు నాయుడుకి ముఖ్యమంత్రి పీఠం
- విశ్వనాథ్ శాస్త్ర సంబంధమైన వ్యూహాల ఫలితం



**విజయవాడ మే 3 మనం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వపు ఆస్థాన జ్యోతిష విశ్వనాథ్ అనేక సందర్భాల్లో చంద్రబాబు నాయుడుకి శాస్త్ర సంబంధమైన వ్యూహాలను అనేకం తెలియజేశారు. వాటిలో కొన్ని ముఖ్యమైనవి చంద్రబాబు కారణజన్ముడు కాబట్టే అమరావతి నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారని విశ్వనాథ్ తెలియజేశారు. 2019 ఎన్నికల తర్వాత చంద్రబాబు శకం ముగిసిందని అందరూ అన్నప్పుడు విశ్వనాథ్ 13.2.2020 న ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతి ఉంటుందని చంద్రబాబుమళ్ళీ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని వివిధ వ్యూహ ప్రతి వ్యూహాలను రచించవలసిందిగా ఆయనకు సూచించారు. రాజధాని అమరావతిని పునర్ నిర్మించడానికి పూర్వ వైభవం తీసుకురావడానికి, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని 5.7.2020, 1.9.2022 న చంద్రబాబు కు తెలియజేశారు. 4.8.2022 న విశ్వనాథ్ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించబోతోందని మీయొక్క సేవలు అందులో ఉపయోగించుకుంటే ఎన్డీఏ కు మేలు జరుగుతుందని ప్రధానికి తెలియజేశానని వారికి చెప్పారు. రాజధాని అమరావతిని పునర్ నిర్మించడానికి పూర్వ వైభవం తీసుకురావడానికి, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని 26.1.2023 , 12.9.2023, 26.1.2023, 20.7.2023, 8.4.2024 చంద్రబాబు కు విశ్వనాథ్ పలు సందర్భాల్లో తెలియజేశారు. ఫలితంగా తిరిగి మళ్లీ భారత ప్రధాని చేతుల మీదుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి, రాజధాని అమరావతి తిరిగి మళ్లీ నిర్మించడానికి 74 కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. విశ్వనాథ్ శాస్త్ర సహాయంతో చంద్రబాబు నాయుడుకి అనేక సందర్భాల్లో రాష్ట్ర, దేశ ప్రయోజనాల దృష్ట్యా వివిధ వ్యూహ ప్రతి వ్యూహాలను తెలియజేసి సఫలీకృతం అయ్యారు. కాలం ఈశ్వర స్వరూపమని ఆ కాలాన్ని తెలియజేసే జ్యోతిష్య శాస్త్రాన్ని అనుసరించి లోకకళ్యాణార్థమై వినియోగించాలని విశ్వనాథ్ చెప్తూ ఉంటారు. శాస్త్రాన్ని అనుసరించి పొందిన ఫలితాన్ని ఎవ్వరూ లెక్కగట్టలేరని దానికి లోబడి సరియైనటువంటి విధానంలో పనులు చేయవలసిందిగా వారు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. లేనియెడల ఫలితం పొందిన వారిపై కాలం తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని కనుక జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుందని ఎల్లప్పుడూ అప్రమత్తం ఉండాలని చెబుతారు.

# ఘనంగా శ్రీ రామానుజుల వారి జన్మదిన వేడుకలు



**జీలుగుమిల్లి,మే 3 మనం న్యూస్ :**మండల కేంద్రం జీలుగుమిల్లి దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రామానుజుల వారి తిరు నక్షత్ర జయంతి వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా స్వామి వారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన పల్లం రవికుమార్,నేలటూరి సత్యనారాయణ మాట్లాడుతూ వైష్ణవ సంప్రదాయాన్ని నిర్మించిన వారిలో ఈయన ముఖ్యులు అని,దేవుడు,ప్రపంచం వేరు కాదని సమాజంలో అణగారిన వర్గాలకు గర్భగుడి దర్శనాలు చేయించిన ఘనత శ్రీరామానుజులు వారికి దక్కుతుందన్నారు.రామానుజుల వారు మనందరికీ గురువుగా దక్కడం మన అదృష్టంగా భావించాలన్నారు. రామానుజుల వారి బోధనలు ఆనాడు సమాజంపై ఎంతో ప్రభావితం చేశాయని.దైవ దర్శనంలో కుల,మత,వర్గ విభేదాలు లేకుండా ఒక విప్లవా త్మకమైన మార్పును రామానుజుల వారు తెచ్చారన్నారు.మనమందరం ఆయన చూపిన మార్గంలో ప్రయాణిస్తూ ఆయన సిద్ధాంతాల సాధనకు కృషి చేస్తూ అందరూ భక్తిమార్గంలో ప్రయాణించాలని సూచించారు.సమతా మూర్తి శ్రీ రామానుజుల వారి జీవితం మనందరికీ ఆదర్శం కావాలని కోరారు.ప్రత్యేక పూజలు అనంతరం అందరూ తిరునామాలు ధరించి జై శ్రీమన్నారాయణ,జై రామానుజ,జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ నగర సంకీర్తన చేస్తూ రామన్నపాలెం శ్రీ రామాలయాన్ని, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పల్లం రవికుమార్ (జంగారెడ్డిగూడెం),నేలటూరి సత్యనారాయణ (ద్వారకాతిరుమల),కోరం నరేష్(అచ్చన్నపాలెం-నల్లజర్ల మండలం)లకు సంఘ సభ్యులంతా కృతజ్ఞతలు తెలియజేశారు.స్వామివారి జయంతికి సహకరించిన గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాసు సంక్షేమ సంఘం నాయకులు పాముల వరప్రసాద్,జెట్టి రామకృష్ణ,గెడ్డం జనార్ధన్,నేలటూరి సత్యం,ఉర్ల బాబి,శ్రీశైలం సురేష్, దాస్యం నవీన్,పోలుకొండ నరసింహారావు బ్రదర్స్, వీర్నాల భవాని,కళ్యాణి,నేలటూరి పద్మ,బట్టు లక్ష్మి, కోరం నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆగిరిపల్లి ఎస్ఐ సిఐ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన



**ఆగిరిపల్లి, మే 3 మనం న్యూస్ :** ఆగిరిపల్లి విజయవాడ వెళ్లే ప్రధాన రహదారి లో వాహనదారులను ఆపి ఆగిరిపల్లి ఎస్ ఐ శుభ శేకర్ మరియు సి.ఐ రామకృష్ణ బృందంతో కలిసి ట్రాఫిక్ మీద అవగాహన కలిగిస్తూ కంపల్సరీ ట్రాఫిక్ నియంత్రణ వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగవని సీ.ఐ రామకృష్ణ వాహనదారులకు తెలియజేశారు. అనంతరం ద్విచక్ర వాహందారులకు హెల్మెట్లు ధరించడం తప్పనిసరి అని ధరించటం వలన ఎటువంటి ప్రమాదం జరగదని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆగిరిపల్లి ఎస్ ఐ శుభ శేఖర్ ట్రాఫిక్ నియంత్రణలు తప్పనిసరిగా పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఎస్ ఐ శుభ శేకర్ సి.ఐ రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట మే 3 మనం న్యూస్.** పేదలకు అయిదు రూపాయలకే భోజనం అందించే లక్ష్యంతో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం కొత్తపేటలో నూతనంగా అన్న క్యాంటీన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కొత్తపేట పంచాయితీ పరిధిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని రైతు బజార్ ప్రక్కన ఉన్న సత్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల వైద్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

### - ఎమ్మెల్యే సత్యానందరావు

### బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.





**రావులపాలెం మే 3 మనం న్యూస్ :** వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రయివేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల డాక్టర్ లాంటివారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన వారు 1. పమ్మి వెంకట్రావు ఆత్రేయపురం - 60,000/-, 2. పెనుమల్ల నాగ కుమారి ఆత్రేయపురం - 20,000/-, 3. దొమ్మేటి వైష్ణవి, మెర్లపాలెం - 37,551/-, 4. వరసాల శ్యామల ర్యాలీ - 37,378/-, 5. యర్రా ఏసుదాసు, దేవరపల్లి - 40,000/-, 6. నేతల కమల కృష్ణ కుమారి దేవరపల్లి - 25,000/-, 7. మార్గాన రాజేష్,ఈతకోట - 23,400/-, 8. కముజు సత్యనారాయణ ఈతకోట - 70,000/-, 9. వీరవాసరపు మురళి కృష్ణ గోపాలపురం - 2,15,241/-,10. సానబోయిన నాగవెంకట రమణ, పొడగట్లపల్లి - 40,000/-, 11. యర్రంశెట్టి వెంకట సత్యనారాయణ రావులపాడు -60,000/-, 12. గొలుగూరి రామకృష్ణ శంకర రెడ్డి రావులపాలెం 2,52,013/-, 13. బంగారు జాన్సన్,రావులపాలెం - 2,26,912/-, 14. కొనాల సాయి కార్తీక్ రెడ్డి, ఊబలంక - 1,45,920/-, 15. బొక్కాశ్రీనివాస్ వెదిరేశ్వరం - 52,384/-, 16. చొడపనీడి రాంబాబు కొత్తపేట - 39,114/- , 17. పలివెల వంశీ కృష్ణ కొత్తపేట - 77,250/-, 18. లేళ్ల బుల్లబ్బాయి మోడెకుర్రు - 67,470/-, 19. గొలకోటి రామ తులసి మోడేకుర్రు - 30,786/-, 20. నూకల త్రిమూర్తులు వానపల్లి - 30,786/-, 21. నాగిరెడ్డి వీరన్న చెముడులంక -89,211/-, 22. దాసరి వెంకటేశ్వరరావు జొన్నాడ - 55,000/-, 23. నంద్యాల కొండావతి మడికి - 52,712/-, 24. కోటిపల్లి వీర వెంకట సత్యనారాయణ మూర్తి పెనికేరు - 50,950/-, 25. సూరపురెడ్డి పద్మజ సంధిపూడి - 45,350/-, నేటి దఫాలో మొత్తం 18,44,428/- (పద్దెమ్మిది లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది రూపాయలు) రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ చేసినట్టు సత్యానందరావు తెలిపారు. చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాలకొల్లు తరహాలో పోడూరులో మంచినీరు సరఫరా

- సర్పంచ్ సువర్ణ రాజు ఆలోచన విధానం చాలా గొప్పది
- సువర్ణ రాజు తర్వాత సర్పంచులు కూడా ఈ మంచినీటి విధానాన్ని కొనసాగించాలి



**పోడూరు మే 3 మనం న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లులో అందించే మంచి నీరుకు జిల్లా వ్యాప్తంగా మంచి పేరు ఉంది. అలాంటి తరహాలోనే పోడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ చెట్టు బత్తుల సువర్ణ రాజు ఆలోచన విధానంతో,పంచాయతీ తరపున ఎటువంటి కెమికల్స్ ఉపయోగించకుండా స్వచ్ఛమైన మినరల్ వాటర్ ని అందిస్తున్నారు. దీంతో నిత్యం ప్రజలు మంచినీరుని పట్టుకోవడంతో మంచినీరుని పట్టుకోవడానికి ఏర్పాటు చేసిన ప్రదేశం మొత్తం ప్రజలతో రద్దీగా ఉంటుంది.కాగా ఈ మంచినీటి వ్యవస్థను పంచాయతీ వారు ఏర్పాటు చేసిన తర్వాత గ్రామంలోని ప్రజలందరూ ఈ మంచినీరికి అలవాటు పడి తమ దాహాన్ని తీర్చుకుంటూ ఎటువంటి అనారోగ్యం పాలు కాకుండా జీవిస్తున్నామని తెలపడం మంచి పరిణామం, గ్రామ ప్రజలు మాత్రమే కాకుండా ఈ నీరును చుట్టుపక్కల గ్రామాలు అయినటువంటి కవిటం, పండిత విల్లూరు, తూర్పుపాలెం తదితర గ్రామాలనుంచి కూడా రోజు ప్రజలు వచ్చి ఈ మంచినీరును పట్టుకెళ్ళి వారి దాహాన్ని తీర్చుకుంటున్నామని తెలుపుతూనే పోడూరు గ్రామంలో సర్పంచ్ సువర్ణ రాజు ఏర్పాటు చేసినట్టుగానే మా గ్రామాల్లోకుడా ఇలాంటి పద్ధతినే కొనసాగించి ప్రజలకు మంచినీరు అందించి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరుతున్నారు. ఈ మంచి నీటిని ప్రజలు వినియోగిస్తుండడంతో సర్పంచ్ సువర్ణ రాజు ఆధ్వర్యంలో ప్రజలను ఎండ,వాన, బారి నుండి కాపాడడానికి ఒక షెడ్డును కూడా ఏర్పాటు చేయటం శుభ పరిణామం, అంతేకాకుండా ప్రజలు నీరుని పట్టుకునే సమయంలో ప్రజల కాళ్లకు బురద అంటుకోకుండా ఆ ప్రాంతమంతా సిమెంటు చేయించడం ఇంకా మంచి పద్ధతి, ఏది ఏమైనాప్పటికీ పాలకొల్లు తరహాలో పోడూరు గ్రామంలో కూడా మంచినీరును ప్రజలకు అందించి ఇంతటి మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీరుస్తున్నటువంటి సర్పంచ్ సువర్ణ రాజు ఆలోచన విధానం అభినందించదగ్గది.

**సర్పంచ్ సువర్ణ రాజు మంచి పని చేశారు.**



పోడూరు గ్రామంలో ఎటువంటి కెమికల్స్ కలపకుండా పంచాయతీ తరపున ప్రజలకు నీరు అందిస్తు గ్రామ సర్పంచ్ చెట్టు బత్తుల సువర్ణ రాజు మంచి పని చేశారని తెలిపారు, అంతేకాకుండా ప్రజల సౌకర్యార్థం ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మంచి అందించడం చాలా గొప్ప విషయమని, ప్రజలకు మోకాళ్ళ నొప్పులు ఇతర రోగాలు రాకుండా ఈ నీరుని తాగిన తర్వాత తమ ఆరోగ్యాలు బాగుపడ్డాయని పోడూరు, అంబటి వాని చెరువు, చంద్రరాజు చెరువు, కొత్తపేట, గంగన్న చెరువు, పూజారి వారి గురువు, నంబూరు వాని గురువు కు చెందిన ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేసి సర్పంచ్ చెట్టుబత్తుల సువర్ణ రాజు వినూత్నమైన ఆలోచన విధానంతో ఏర్పాటు చేయబడిన ఈ మంచినీరు విధానాన్ని తర్వాత సర్పంచులు కూడా కొనసాగించి ప్రజలు దాహార్తిని తీర్చడంతోపాటు,వారు ఆరోగ్యాన్ని కూడా కాపాడాలని కోరుతున్నారు.

# ఏ.పి.యు.డబ్ల్యు.జె జిల్లా అధ్యక్షులుగా మండెల నాగ వెంకట ప్రసాద్ (బాబి) ఏకగ్రీవ ఎన్నిక



## రామచంద్రపురంలో ఏపీయుడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం

**అమలాపురం మే 3 మనం ప్రతినిధి :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయుడబ్ల్యుజె) సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించగా, ప్రింట్ మీడియా తరపున మండెల నాగ వెంకట ప్రసాద్ (బాబి) జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా తరపున జిల్లా అధ్యక్షులుగా కొర్లపాటి ప్రదీప్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రింట్ మీడియా నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా బోడపాటి వరప్రసాద్, కోసూరి అప్పారావు, లంకలపల్లి పణికుమార్, ప్రధాన కార్యదర్శిగా కాటే భీమశంకరం, కోశాధికారిగా యం. వి అబ్బాస్, సంయుక్త కార్యదర్శులుగా యం.వి దుర్గాప్రసాద్, ఏడిద దొరబాబు, డి.రాఘవేంద్ర నాయుడు, ముదునూరి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా పెరవలి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా ఆకుల సత్యనారాయణ, కె.వి.సత్యనారాయణ,పి.ఎస్ నాయుడు, కోళ్ల దుర్గా ప్రసాద్, సి.హెచ్ మధు కుమార్, చెల్లే లక్ష్మీనారాయణ, కె. వీరభద్రరావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు ఆద్యంతం అత్యంత ఉత్కంఠభరిత జరుగాయి. ముఖ్యంగా జిల్లా అధ్యక్ష పదవికొరకు అమలాపురంకు చెందిన ఎం.ఎన్.వి ప్రసాద్, సుంకర ప్రసాద్ లు పోటీ పడ్డారు. రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు మరియు స్వాతిప్రసాద్ లు ఇద్దరినీ సమన్వయ పరిచి ఎం.ఎన్.వి. ప్రసాద్ ను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసారు. ఈ సమావేశానికి ఏడు నియోజకవర్గాలనుండి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కొత్త కార్యవర్గ నియామకాన్ని సమర్థించి, నూతన అధ్యక్షులు బాబికి, కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో రైతులకు మహర్దశ

## – మంత్రి రామానాయుడు

## కోటి ఎనిమిది లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పాలకొల్లు, మే 3,మనం ప్రతినిధి :** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం తో పాటు పాలకొల్లు నియోజకవర్గంలోనూ రైతులకు మహర్దశ వంటిదని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మన రైతు మన రామానాయుడు కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గంలో అరటి కట్ల, కొమ్ముచిక్కాల గ్రామాల్లో కోటి ఎనిమిది లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. 23.70 లక్షలతో కొమ్ము చిక్కాల గ్రామంలో కర్ణాల పుంత దగ్గర లో రాపాక చానెల్ పై గ్రావెల్ రహదారుల పనులు, 27.70 లక్షలతో గ్రామ పంచాయతి దగ్గరలో రాపాక చానెల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, 15 లక్షలతో అరట్లకట్ట గ్రామంలో అరట్ల కట్ట బ్రాంచ్ చానల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, 41.50 లక్షలతో రాపాక చానెల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ముందుగా ఆయా గ్రామాల్లో మంత్రి రామానాయుడుకు పెద్ద సంఖ్యలో రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రైతుల కష్టం కన్నీళ్లు తెలిసిన వాడిగా నిరంతరం రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తున్నానని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో నా నియోజకవర్గ పరిధి కొమ్ముచిక్కాల నుంచి తిల్ల పూడి పాలెం శివారు వరకు రాపాక ఛానల్ వెంబడి నాలుగైదు సార్లు పాదయాత్ర జరపగా గట్టు వెంబడి వెళ్లే పరిస్థితి లేక సమీప కొబ్బరి తోటలు, పుంతలు, రైల్వే ట్రాకుల గుండా వెళ్ళవలసి వచ్చింది అన్నారు. రైతులు నడవడానికి కాకుండా పండిన ధాన్యాన్ని తెచ్చుకునే పరిస్థితులు లేవని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో కాలవల వెంబడి రహదారుల నిర్మాణం చేపట్టామని, మళ్లీ కూటమి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున చేపడుతున్నామని ఇక ఎటువంటి కష్టాలు ఇబ్బందులు ఉండవని రైతులే సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. గత ప్రభుత్వం రైతులను, వ్యవసాయాన్ని, ఇరిగేషన్ ను పట్టించుకోలేదన్నారు. నేడు ఆఖరి పొలం వరకు సమృద్ధిగా నీరు అందిందని, ఎకరానికి 60 నుంచి 65 బస్తాల ధాన్యం దిగుబడి వస్తుందని, ధాన్యం అమ్మిన రెండు మూడు రోజుల్లో బ్యాంక్ ఖాతాలో సొమ్ములు జమవుతున్నాయని రైతులు సంతోషంగా చెబుతున్నారన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి రాజధాని లేదని నేడు అమరావతి రాజధాని రైతుల విజయమే అన్నారు. చంద్రబాబు ప్రపంచ స్థాయి రాజధాని ఏర్పాటు ద్వారా విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలగబోతాయి అన్నారు. ప్రధానంగా రాజధాని సంపద ద్వారా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి, సంక్షేమానికి కొదవ ఉండదన్నారు. రైతు సంక్షేమంగా పనిచేసే కూటమి ప్రభుత్వానికి రైతంగం అండగా నిలవాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, తుల రామలింగేశ్వరరావు, ఉనమట్ల కబర్ధి పోత్తూరి కుమార్ స్వామి రాజు, చింతపల్లి సత్యనారాయణ పోత్తూరి విజయకుమార్ రాజు, కోడేటి రాంబాబు, చింతపల్లి శ్రీనివాసు, చింతపల్లి లక్ష్మీ కుమార్ ఇ జక్కం శెట్టి సత్యనారాయణ, రామకృష్ణ, , అందే కోటి వీరభద్రం, సాగర్ సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైస్ కూరలు సాంబారు రసంతో చేపల పెంపకం





## ప్రజల ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని కాపాడాలి

## గాలి నీరు భూగర్భ జలాలు కలుషితం

**కైకలూరు, మే 3 మనం, ప్రతినిధి:** సమాజంలో ప్రతి ఒక్కరు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకుంటారు. మాంసాహార ప్రియులైతే చికెన్ మటన్ చేపల పై మక్కువ చూపుతారు. కైకలూరు మండలం గుమ్మళ్ళపాడు గ్రామంలో చేపల చెరువులో మిగిలిపోయి నిల్వ ఉన్న కూరలు. రైస్. సాంబారు రసంతో చేపల పెంపకం చేస్తున్నారు. ఇటు ప్రజల ఆరోగ్యం అటు పర్యావరణానికే ప్రమాదాన్ని తీసుకొస్తున్నారు. హైదరాబాదు, మరియు భీమవరం నుండి నిల్వ ఉంచిన రైస్ కూరలు వ్యర్థాలను టన్నులకొద్దీ వ్యానుల ద్వారా గుమ్మళ్ళపాడు గ్రామం తీసుకువస్తున్నారు. దీనితో భూగర్భ జలాలు కలుషితమై పర్యావరణానికి నష్టం కలిగించేలా ఉంది. నిలవ ఉంచిన వ్యర్థాలను తరలించే క్రమంలో వాయు కాలుష్యం వెదజల్లుతూ వ్యర్థాలను తీసుకెళ్లే వాహనం వెళ్లిన మార్గంలో కనీసం 10- 20 నిమిషాల వరకు భరించలేని దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వ్యర్థాలు తినడం వల్ల చేపలు త్వరగా బరువు పెరగటంతో పాటు మేత ఖర్చు కూడా తగ్గుతుంది. సాధారణంగా చేపలకు ఆహారంగా తవుడు. సోయాబీన్ వంటి వాటితో ఉత్పత్తి చేసిన మేతను వాడుతారు. అలాగే ఆరోగ్యంవంతమైన చేపలు ఆహారంతో అందుబాటులోకి వస్తాయి. అదే రైస్. కూరలు సాంబారు రసం, చేపను పెంచేందుకు తక్కువ ఖర్చు అవ్వటం త్వరగా చేపలు బరువు పెరగటంతో వాటిపైనే కొందరు పెంపకం దారులు దృష్టి పెడుతున్నారు. అయితే ఈ చేపలను తినేవారు అనేక వ్యాధుల బారిన పడతారనే విషయాన్ని వారు గ్రహించలేకపోతున్నారు. వ్యర్థాలతో పెంచిన చేపలను తినటం ఆరోగ్యానికి హానికరం కాలేయ, జీర్ణకోశ సమస్యలతో పాటు పేగు పుండు, గ్యాస్టిక్ మలబద్ధకం ఫైల్స్ శర్మ వ్యాధులు వంటివి తలెత్తుతాయి, మహిళలకు నెలసరి, పలు రకాల క్యాన్సర్ సమస్యలు వస్తాయి, వీటిని తిన్న చిన్నారులైతే త్వరగా అనారోగ్యం బారిన పడతారు. పైగా వ్యర్థాలు ఉపయోగించే లేదా నిల్వ చేసే పరిసరాల ప్రాంతాలు పూర్తిగా వైరస్ తో నిండి పర్యావరణానికి ముప్పు కలిగేలా తయారవుతుంది. అక్కడ గాలి కూడా ప్రమాదకరంగా మారుతుంది ఈ గాలిని పీల్చే వారు త్వరగా వ్యాధుల బారిన పడే అవకాశం ఉండటంతో దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నేటి నుంచి క్రీస్తు రాజ్య సువార్త సభలు



**కాట్రేనికోన మే 3 మనం న్యూస్ :** మండల పరిధిలోని కుండలేశ్వరం ఎఫ్ ఈ సి చర్చి నందు ఈ నెల 4,5,6 తేదీలలో అనగా ఆదివారం, సోమవారం, మంగళవారం మూడు రోజులు పాటు సాయంత్రం 6 గంటల నుండి క్రీస్తు రాజ్య సువార్త సభలు నిర్వహించడం జరుగుతుందని కన్వినర్ అంబటి సామ్యేల్ రాజు తెలిపారు. ఫెయిత్ ఇవాంజలికల్ కాంగ్రిగేషన్ వారు నిర్వహించు క్రీస్తు రాజ్య సువార్త సభలకు ఒంగోలు నుండి పాస్టర్ పౌలు, బిట్రగుంట నుండి రెవ డాక్టర్ ఐజయ్య, గోపాలపురం నుండి పాస్టర్ దాసన్న, నెల్లూరు నుండి పాస్టర్ సాల్మన్ రాజు,సిరిపల్లి నుండి బిషప్ యేసు పాదం విచేస్తున్నారని అయన తెలిపారు.కార్యక్రమం లో అందరూ పాల్గొని దేవుని వాక్యం విని ప్రభు ఆరాధన లో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమం లో ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.లైవ్ స్ట్రీమింగ్ ఎఫ్ ఈ సి మినిస్ట్రీస్ ద్వారా జరుగుతుందన్నారు.

# సోలార్ ప్రాజెక్టుల పేరుతో భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టపెట్టడం సరైన విధానం కాదు






**గాంధీనగర్ మే 3 మనం న్యూస్ :** పచ్చని పంట పొలాలు ఉన్నచోట సోలార్ ప్రాజెక్టుల పేరుతో భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టపెట్టడం సరైన విధానం కాదని ఆమ్ ఆద్మీ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధి అంటే "రైతుల భూములను డొల్ల కంపెనీలకు కట్టబెట్టడమేనా" అన్న అంశం మీద ఆమ్ ఆద్మీ పార్టీ అన్ని రాజకీయ పక్షాలతో గాంధీనగర్ లోని చాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ సుంకర పద్మశ్రీ, సిపిఐ పార్టీ నగర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, పార్టీ పెద్దలు ప్రజాసంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రామాయపట్నం పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులకు అండగా నిలబడాల్సిన సమయం వచ్చిందన్నారు. పచ్చని పంట పొలాలుగా ఉన్న భూములను సోలార్ ప్రాజెక్టుల పేరుతో బీడు భూములను చేయటం సరైన విధానం కాదన్నారు. నీటి వసతి లేని బంజరు భూములను ప్రాజెక్టులకు కేటాయించాలన్నారు. సామర్థ్యం లేని డొల్ల కంపెనీలకు భూములు కేటాయించటం వ్యతిరేకిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రైతుల పట్ల జగన్ చేసిన తప్పిదాలనే కూటను ప్రభుత్వం కూడా చేస్తుందన్నారు. రామాయపట్నం రైతుల కోసం కలసికట్టుగా ప్రభుత్వ రైతు వ్యతిరేకవిధానాలకు వ్యతిరేకంగాపోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.నీటి సౌకర్యం లేని బీడు భూములను సోలార్ ప్రాజెక్ట్ లకు కేటాయించాలని ప్రభుత్వానికి సూచించారు. రామాయపట్నం భూముల కేటాయింపును రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంవేడుకలు నిర్వహించిన టిడిపి నేతలు



**జగ్గంపేట మే 3: మనం న్యూస్ :** ప్రాథమిక హక్కుల్లో ఒకటైన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని ( వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే) నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగా జగ్గంపేట, స్థానిక టిడిపి కార్యాలయంలో పత్రిక స్వేచ్ఛ దినోత్సవం వేడుకలు నిర్వహించుకున్నామని మీడియా సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట, గండేపల్లి టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మీడియా, సోషల్ మీడియా కి సేవలు అందిస్తున్న పాత్రికేయులు మండపాక అప్పన్న దొరను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక హక్కుల్లో ఒకటైన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. నిష్పక్షపాతంగా వార్తలు అందించే జర్నలిస్టులను గౌరవించడంతోపాటు పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలియజేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.మీడియాను ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా పేర్కొంటారు. కచ్చితమైన సమాచారాన్ని నిర్భయంగా అందించడం దీని విధి. ఈ కారణంగానే ప్రభుత్వాలు, సంస్థలు, వివిధ వ్యక్తులు మీడియాపై ఆంక్షలు విధించి.. పత్రికా స్వేచ్ఛకు ఆటంకం కలిగిస్తున్నారు. పత్రికా సంస్థలు, విలేకరులపై భౌతికదాడులకు సైతం పాల్పడుతున్నారు. వీటన్నిటిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, గండేపల్లి క్లస్టర్ ఇంచార్జి బొల్లం రెడ్డి రామకృష్ణ, మల్లిసాల సర్పంచ్ సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి కాజా, జగ్గంపేట టౌన్ తెలుగు యువత అధ్యక్షులు కొండ్రోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం నిద్రలేవగానే ఆకలిగా అనిపిస్తోందా.. బెస్ట్ ఫుడ్ ఐడియాస్ మీకోసం..

చాలా మందికి ఉదయం నిద్ర లేచిన వెంటనే ఆకలిగా అనిపిస్తుంది. రాత్రిపూట కడుపు నిండా భోజనం చేసినప్పటికీ ఉదయం మేల్కొన్న క్షణం నుంచి ఏదైనా తినాలనే కోరిక పుడుతుంది. కొంతమంది ఆకలేస్తున్నా ఎప్పటికో తింటుంటారు. ఇది చాలా తప్పు. అలాగని హడావుడిగా ఏదొకటి తినేయడమూ కరెక్ట్ కాదు. ఉదయపు ఆకలిని తీర్చుకోవడానికి తప్పుడు ఆహారాలను ఎంచుకుంటే శరీరానికి సరైన పోషకాలు అందవు. ఇది వారి ఫిట్‌నెస్‌ను ప్రభావితం చేస్తుంది. నిజానికి, మనం రోజులో తీసుకునే మొదటి ఆహారమే మన ఆరోగ్యాన్ని నిర్దేశిస్తుంది. కాబట్టి, ఉదయపు ఆకలిని తీర్చుకోవడానికి తినాల్సిన 5 ఆరోగ్యకరమైన అల్పాహారాలు ఏంటో చూద్దాం.. డ్రై ఫ్రూట్స్ : పోషకాలు సమృద్ధిగా ఉండే డ్రై ఫ్రూట్స్‌ను ఖాళీ కడుపుతో తింటే చాలా మంచిది. ఇందులో వివిధ విటమిన్లు, ఖనిజాలతో పాటు కేలరీలు, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నేఒక గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఆ రోజుకు కావాల్సిన పోషకాలు శరీరానికి అందుతాయి.

**అరటిపండు :** అరటిపండును ఖాళీ కడుపుతో తినవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది పేగు కదలికలను పెంచి జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మీ ఉదయపు ఆకలిని తీర్చుకోవడానికి తేలికైన, పోషకాలున్న ఆహారం తినాలని కోరుకుంటే అరటిపండు బెస్ట్ ఛాయిస్. ఈ పండు శరీరంలో శక్తి స్థాయిలను పెంచడంలో సహాయపడుతుంది. చాలాసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. అయితే, గ్యాస్, ఎసిడిటీ ఉన్నవారు తినకపోవడమే మేలు.

**కొబ్బరి నీళ్లు** : ఉదయం ఖాళీ కడుపుతో కొబ్బరి నీళ్లు తాగితే ఎలక్ట్రోలైట్స్ శరీరానికి అంది తాజా అనుభూతి కలుగుతుంది. ఇది కేవలం రిఫ్రెషింగ్ డ్రింక్ మాత్రమే కాదు. రాత్రంతా డీహైడ్రేట్ అయిన శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలను తక్షణమే అందిస్తుంది.

**ఓట్ మీల్** : ఉదయం మేల్కొగానే అల్పాహారంగా ఒక గిన్నె ఓట్ మీల్ తింటే ఆరోగ్యానికి చాలామంచిది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది కాబట్టి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించడంలో సహాయపడుతుంది.

**గుడ్లు :** గుడ్లలో అన్ని రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో అధిక నాణ్యత గల ప్రోటీన్, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి కండరాల ఆరోగ్యాన్ని పెంచడంలో సహాయపడతాయి. మీ ఉదయం ఆకలిని తీర్చుకోవడానికి ఇది బెస్ట్ హెల్తీ బ్రేక్‌ఫాస్ట్.